నవ్యాంధ్ర కవి బ్రహ్మ 'ఏటుకూరి' సంస్కృతి

సృజనాత్మకమైన కళలన్నింటిలోనూ కవిత్వానికి చిత్రమైన స్థానం. సామాన్యుని నోటపడి, ఎందుకూ కొరగాని పదాలే మహాకవినోట కెలబడి కప్పుడు, రమణీయార్థాలను ప్రతిపాదిస్తాయి. నిజమైన కవిత్వానికి చిహ్నమేమిటంటే అది పదిమంది నరతువాత, కవిగారికి కొత్తరక్తం పట్టిన అనుభూతి కలగాలి. జన్మజన్మాంతరాల మమకారమనేలోతో మేలుకొని, సన్నగా రవళించాలి. మెదడులో దీపం వెలిగి నట్లుండాలి.

ఆనాడూ, ఈనాడూ, ఏనాడైనా, ఏదేశంలోనైనా, ఏ భాషలోనైనా, తమ ప్రచండ కవితాధిపతులతో, సాహిత్యశాలాన్ని తేజోయమానంగా ప్రకాశింపజేయుగల మహాకవులు కొద్దిమంది మాత్రమే ఉంటారు మన ఆంధ్ర భాషకు సంబంధించి వంతెనవరకు అట్టి కొద్దిమందిలో స్వర్గీయ ఏటుకూరి వేంకటనరసయ్య గారొకరు.

జీవిత విశేషాలు

నరసయ్యగారు గుంటూరుజిల్లాలోని పత్తిపల్లి తాలూకాకు చెందిన పెద కూరపాడు గ్రామంలో 1911 సం॥లో జన్మించారు

నరసయ్యగారికి బాల్యంలో చదువు మీద ధ్యాసే లేకుండా పోయింది పొలాలవెంటా, పుంతలవెంటా తిరుగుతుండేవారు. దీనిఫలితం, బడికి వచ్చిన తోటిజన ఇబ్బడి ముబ్బడిగా గోవ కర్రీలు, కోదండం, గుంజీళ్లు తీయడం- ఇవన్నీ నరసయ్యగారు అనుభవించ కలవికచ్చేది. వారితండ్రిభూమయ్యగారు "దనికి కారణం ఏమిటి చెప్మా" అని తీవ్రంగా ఆలోచించారు. చదువు చెప్పే విధానంలోనే ఏదో లోపమున్నదని అనుమానించారు. ఆంధ్ర మహాభారతం చెప్పించి పురాణ కాలక్షేపం చేయించారు. ఆనాటి మహాభారత శ్రవణ ప్రభావం నరసయ్యగారి జీవితాన్నే మార్చివేసింది. చదువు పట్ల ఆసక్తి పెంపొందింది. అమరము, పంచకావ్యాలు చదివారు. ఛందోబద్ధమైన పద్యరచనచేయ మొదలెట్టారు.

కర్షక కుటుంబంలో పుట్టడం, పొలాలలోను, పల్లెలలోను కలసిమెసి పుండటం మూలాన నరసయ్యగారి భావకవి కొత్తజిగి ఏగి సమకూరాయి. గ్రామీణ భాషలో సులభంగా పాడుకో దగిందుకు వీలుగావుండే పాట రెండో వాయిచిన్నతనంలో శ్రేష్ఠమైనది.

జాతు వీరూ సంస్కృతిని చదవకుని పలహా యిచ్చారు. అమృతలూరు సంస్కృతపాఠశాల, తెనాలిసంస్కృత కళాశాలల్లో సంస్కృతం చదవ పాగాను కాని అందులో పాండిత్యం సంపాదించాలంటే ఎన్నో అవరోధాలేర్పడ్డాయి.

ఆరోజుల్లో సంస్కృతభాషాభ్యాసం బ్రాహ్మణుల వరకే పరిమితమయి వుండేది బ్రాహ్మణేతరులు సంస్కృతం చదవకూడదనేవారు. ఈ వాదానికి ప్రతిగా శ్రీమాన్ తిరుమల గుడిమెళ్ళ వరదాచార్యులుగారు చిట్టిగూడూరులో వారసింహ సంస్కృత కళాశాలను స్థాపించి అన్ని కులాలవారికి అన్ని మతాలవారికీ, సంస్కృతం చదువుకు నే అవకాశం కలిగించారు నరసయ్యగారు, చిట్టిగూడూరు కళాశాలలో చదివి, 'ఉభయభాషాప్రవీణ' పట్టం తీసుకున్నారు.

ఉభయభాషా ప్రవీణ పూర్తి కాగానే గుంటూరుజిల్లాబోర్డులో ఉపాధ్యాయుడుగా చేరారు చేరిన తరువాత వివాహం చేసుకొన్నారు ఆ వివాహం కూడా ఒక పూలదండ సాక్షిగానే జరిగింది

నరసయ్యగారు సంఘ సంస్కర్త. కవి కాబట్టి 'వి వా హ వి ధి' పనుపరించి వారు ఆంధ్రదేశంలో వందలాది వివాహములు జరిపించారు. కాబట్టి ఛిజంత్రీతో జరిగే బూటకపు వివాహాల తతంగం వారికేమాత్రం గిట్టేది కాదు. ప్రకృతి సాక్షిగా పిల్లా - పిల్లవాడూ ఇష్టపడి ముడిపెటుకోవడమే మంచిదని వారి నిశ్చితాభిప్రాయం.

రచనలు

1982 సం॥ నుండి పూర్తిగా కవితా వ్యాసంగంలోకి దిగారు నరసయ్యగారు. వీరి కవితాసుందరి బహుముఖ సారస్వతి వీధుల్లో విహరించింది. "అలుగుతాడు", "నాయకురాలు", "మరుగుమాంచాల", "వీరభారతం", "ప్రేమలూలాము", "సిద్ధార్థము", "త్రేతలక్ష్మి", "త్రిపేణి", "నీతి మంజరి", "బాలచంద్రుడు", "కైతు హారిక", "గాంధాలి" మొదలైనవి వీరి ముద్రిత గ్రంథాలు. ఇవిగాక రుద్రమదేవి, అలరాజు రాయబారము, విరుద్ధనైషధము, అంగద రాయబారము, ప్రతాపనిరాహ, బుద్ధిజీవులు బలవు, దివిజ గేయవాక్యం, ఇందుమతి గేయ కథలు అముద్రితాలు

నరసయ్యగారి బహుముఖ సాహిత్య సేవను యావదాంధ్ర దేశమూ గుర్తించింది. వీరికి నిదర్శనంగా "గుంటూరు రైతుసంఘం"వారు వీరికి "కవిబ్రహ్మ" బిరుదు నిచ్చి తమగౌరవాన్ని పత్రికాముఖాన ఆ సందర్భంలో కేంటన నరసయ్యగారు "పూలదండలు మెచ్చి నంతనే ధరించుటగాని ఈ శాలువు అక్షరాలూ ధరించడానికి నా హృదయం ఎంతో ఉంకుతున్నది" అని వారి నిరాడంబరత్వాన్ని వెల్లడించారు. సుకర్లా క్షరాలతో లిఖించిన, కవి బ్రహ్మ బిరుదాంకితమైన సువర్ణ ఫలకాన్ని నరసయ్యగారికి బహూకరించారు ఆంధ్ర దేశంలోని ముఖ్యపట్టణాలలోనే కాకుండా మారుమూలలోనున్న గ్రామాలలో సైతం వారికి అఖండ సత్కారాలెన్నో జరిగాయి.

అటుతర్వాత కొన్నాళ్ళకి 1919 సం॥ నవంబరు 10 వ తేదీ రాత్రి జ్వరం తగిలి హఠాత్తుగా వెంకటదిరసయ్యగారు మరణించారు. ఆనాటితో నవ్యాంధ్ర కవిబ్రహ్మ కథనం పాఠకుల పరిధి నుండి కోసలో చేరిపోయింది.

కవితలోని కమనీయత

ఏటుకూరి వేంకటనరసయ్యగారి జీవిత విశేషాలను గురించి తెలుసుకొన్నాం స్థాలీపులాకన్యాయంగా వారి కవితలోని కమనీయతను కవి చూద్దాం

మనభాషలో ప్రధానమైన సాహిత్య శాఖలు రెండున్నాయి. గతానుగతికంగా వచ్చే 'సంప్రదాయశాఖ' ఒకటి, ఈ వాతావరణంలో యినుడని 'ఏదో ప్రభావం గల శాఖ' మరొకటి ఈ రెండింటిలోనూ, ఏ ఒక్క పరిమైన మార్గం కాదని నరసయ్యగారి అభిప్రాయం రెండు విధాలలోని మంచిని సమన్వయ పరచడం అవసరమనుకొన్నారు. 'వీరభారతం'లో ఆ పని చేశారుకూడాను, చూడండి:

"తొల్లి సడల్పు కిప్పటి
దుల్ నిరసింపక ప్రాతకొత్తలం
దుల్లముజేసి జేశ కవి
తోచిన మార్గములన్ గమించు మా
కొల్లనిదేమి కద్దు విని
భోజ్యలకావ్యధార్థయుక్తులం
దల్లడి పాలుగాని కవి
తానవమానిన మెల్లజేశలన్ ...

అలవాడు తెలుగు పదుల కోష్ణ గంభీరంతో పాంగి, కాల్యోత్సుంగ తుంగాలతో ప్రవహించి, జాగురేటి మూర్చిపేస్తున్నది. ఆంధ్రసాహిత్యంలో ఈగ్రంథం ఒక మణిపూస వంటిది

సంఘంలో ఎతనావస్థలోనున్న నైతిక విలువలను పునరుద్ధరించ డానికి కవిబ్రహ్మ 'పితామహుడి' రచించారు అందులోని తత్పద్యం చూడండి:

'పారిపాటు తేనవాని
పొయగు పహాయం పాకింత
పొందనివానిన్
మరణంబు లేని వారిని
తిరమా కనదిత్రగు స్వ
దస్తరమందున్'

నరసయ్యగారి కవితలో అక్కడక్కడా ఈనాటి రాజకీయ భావాలుగూడా కొన్ని గోచరిస్తున్నాయి. ఈ క్రింది పద్యం తిలకించండి

'విరులు పుట్టుకేళయున విప్లవముల్
చెలరేగు నందు దే
ధారుణిలోన శాంతియతి ధర్మము
జేస్తదు దానిగోర బ్రజా
భారణి మూలమప్పుడో త్రోవకువచ్చు
ప్రభుత్వ మంతటన్
చేరుప్రతిష్ఠ లాందు సుభిక్షములై
పెరుగున్ స్వరాజ్యములో"

ఇటువంటి మణిపూసలతో ఆంధ్ర సరస్వతికి అమూల్యమైన ఆభరణాలా గూర్చిన శ్రీ వేంకట నరసయ్యగారు యావదాంధ్రులకు చిరస్మరణీయులు. వారికి మా స్మృత్యంజలి

'చిత్తూర్ రాణిపద్మిని'

రాణి ఫిల్మ్సుచే సింధూర్ ఫిల్మ్సు వారి "చిత్తూరు రాణిపద్మిని" త్వరలో విడుదల అవుతుంది. పద్మినిగా కైకాలసుందరీమా, భీమసింగ్‌గా కాజీ నాగేశ్వరరావు నటించారు.

పెళ్లి బేరాలు

రచన: కాట్రగడ్డ వెంకటేశ్వరరావు

ఆబ్బబ్బ. ఎల్లాగ ఈ సమస్యను పరిష్కరించేది? ఇంటినుండి బయలుదేరి బయటకు వస్తే సరి, ప్రతివాడూ అడిగేవాడే ఏమయ్యా కూతురు పెళ్ళి ఎప్పుడు చేస్తావు అని. ఎంత ఆప్యాయంగా అడుగుతారు, ఆత్మ బంధువుల్లాగ. తీరామాస్తే పహాయం చేసేవాడు గాని, పలహా యిచ్చేవాడు గాని, ఒక్కడు లేడు.

ఇక ఇంట్లో అంతకన్నా అన్యాయం కొత్త చెప్పులు అరిగేదాకా తిరిగావని తెలుసు అయినా మా ఆవిడగోల యింతింత కాదు అగ్నికి వాయువు తోడు అన్నట్లు, మా అత్తగారొకరు. ఇద్దరూ కలసి నన్ను ఒకటే పేపుకు తినటం ఏం! నేను మాత్రం ఊరుకున్నానా? క్రిందటి సీజనునుండి పెరుకుకూనే ఉన్నాను కాలేజీల చుట్టూ, ఆఫీసులచుట్టూ, ఆఫీసర్ల చుట్టూ, ప్రొఫెసర్ల చుట్టూ తిరిగాను. కాని కుదిరితేనా!

ప్రతివాడూ ఎంతిస్తావని అడిగేవాడే! నూరంపూడివారబ్బాయి ఇంజనీరింగు చదువుతున్నాడని తెలిసి, వాళ్ళ కాలేజికి మన పేరయ్యను పంపించాను. ఆయన పేమా అక్కడే తిష్ఠవేసి రోజూకో ఎక్స్‌ప్రెస్ డెలివరీ ఉత్తరం వ్రాసేవాడు ఎంతో ఆశ కలిగేది ఆఖరికి ఒకరోజు నరసరావాడి దగ్గరనుండి వచ్చింది శ్రీముఖం. "మీ రిచ్చే పదివేలూ నా సిగరెట్ ప్యాకెట్లకూ, సినిమా టిక్కెట్లకూ చాలదు మీవల్ల నాకు చాల నష్టం కల్గుతుంది. మీ రాయుబారి పేరయ్యగారు, నా కిక్కడ న్యూసెన్సుగా తయారయ్యారు. నా గొస్తుగా మాటుపుగాటలూ కుళ్ళుగా మెసలో భోంచేయడం, చుట్టుపక్కల వారిని పిలిచి హాస్కు కొట్టడమూ ఆయన నిత్యకృత్యమయింది. పెళ్ళూ చదువుకొందామంటే కనిలా దాపురించాడు. ఈ లేఖ అందిన వెంటనే 24 గంటలలో ఆయనను మీరు పిలిపించకపోతే న్యూసెన్సు కేసు పెట్టవలసి వస్తుందని యిందుమూలముగా తెలియచేయడమైనది."

ఓరి పిడుగా! ఎంతపని జరిగిందను కొని, పెళ్ళిగాం మనియార్డరు ద్వారా డబ్బుపంపి పేరయ్యను రప్పించేశాను.

పోనీ, కనీసళ్ళ వారబ్బాయి వివయిమా అనుకుంటే, అవీ అలాగే చెడిపోయినవి కథ. ఏదో గుం, యల్. వి. గారి దగ్గర బంధువుకదా, ముందు ముందు పైకివస్తాడనుకుంటే వారివన్నీ హిరణ్యాక్ష వరాలుగావున్నాయి ఇరవైవేలు నగదు పుస్తెకట్టేస్తాను పళ్ళెంలో పోసూలట! వివాహమయిన తరువాత యిల్లుకట్టించియివ్వాలట! పరేశన్నా లగ్నంపెట్టుకోవడమే తరువాయి అనుకుంటే, వచ్చి పడ్డది యాటంబాంబులాంటి ఉత్తరం. ధనం పదిలంగా దాచుకోవడానికి గాజేజ బంపెరి వారి పైర్ ప్రూఫ్ యినపెట్టె ఒకటి, కట్టించబోయే యింటికి బాంబాయి బంపెరివారి ఫ్యాను, సైడ్ కాలు కేసియోగ్రాము పెట్టూ, ఇవ్వాలట! పైగా తమ తరపున పెళ్ళికెళ్ళే బంధువులకు కోటువాళ్ళ టేబాలు, టి. ఏ లూ ఇవ్వాలట. ఇదే మన్నా గవర్నమెంటో పనా చెప్పండి టి. ఏ లివ్వడానికి! మందుకొచ్చింది. వెంటనే కాన్సిల్ చేశా.

పరేశంగ్రాస్తారు భద్రయ్యగారి వద్దకు వెళ్ళా, ఆయన వెంటనే ఖచ్చితంగా చెప్పేశాడు. "మావాడికి అప్పుడే మూడు పెండ్లు కచ్చినయన్. (1) ముప్పేలు (2) నలభైలు, (3) యాభైలు. కాలాలంటే మీరుగూడా ఓ ఆఫర్ చెయ్యండి, ఆలోచిస్తాం" అన్నాడు. ఎలాగయినా కంట్రాక్టరు బుద్ధిపోనిచ్చాడు కాదనుకున్నా

అంతటితో వదిలేనా; ఏదో దీనకాయుకీను సంబంధం దా, అని మా తేలివిడిచిన మేనబావగారిని పట్టుకొని ప్రాధేయపడ్డా. ఎంతో తుర్యావగా ఆప్యాయంగా మాట్లాడాడు. ఇంకేం అనుకుంటూ ఉండగానే మరతులు బయటపెట్టాడు.

"మా అబ్బాయి పిల్లను చూడడానికి తన నలభయ్ స్నేహితులతో వస్తాడు. మీ అమ్మాయిని మాట్లాడి స్తాడ, పరీక్షిస్తాడు, ఫొటో తీసుకుంటాడు ఆ ఫొటో బొంబాయిలోఉన్న స్నేహితులకు పంపుతాడు. వారి అభిప్రాయాలు కూడా విన్న తరువాత దీర్ఘంచిరిర్ణయం చెబుతాడు కట్నం విషయం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. మీ గౌరవానికి భంగం లేకుండా, మీ అమ్మాయికి కనీసం పాతికవేలు ముట్టచెబుతారువా" అన్నాడు.

ఇదేమి యింటరూల్స్; ఇదేమి పెళ్ళెక్కు. ఇదేమన్నా పబ్లిక్ సర్వీసు కమిషనా అనుకున్నా. ఆలోచించి ఆలోచించి భద్రందాటుకున్నానుగాని, మా ఆవిడపోరు పడలేక సరేనన్నా.

ఓ సాయంకాలము పెళ్ళికొడుకూ అతని స్నేహితులూ కచ్చారు వారి పేమభావములూ తెలిసాకే ఖంగారు పుట్టింది ఇక మా అమ్మాయిమాట చెప్పాలా! అసలే బెర్రి బాగుద్ది, పెద్దబాలశిక్ష విద్యాసంతో వారిని చూడగానే చెదిరిపోయింది దానికోసోడు "ముందడుగు" సినిమాలోని "నీకు, నాకు జోడుకలిసెనురా" అనేపాట పాడమన్నారు కోపంవచ్చి లేచిపోయింది. వాళ్ళు అవమానం జరిగిందంటూ వెళ్ళిపోయారు.

ఎలాగురా భగవంతుడా అనుకొని మెడికల్ కాలేజీలో యీ సంవత్సరమే చేరిన రామారావుపనియం ఆలోచించడం మొదలెట్టా. కాని ధైర్యం చాలదు కదా వాళ్ళ అన్నయ్య, క్రిందటేడు ఇంజనీరింగు చదువుకు కాలేజీలో చేరి, ఆ క్యాలిఫికేషనుతో పెద సంబంధం సంపాదించి పెళ్ళయిన తర్వాతే మానివేశాడు. మరి రేపు ఇతను కూడా అన్న కుతగ్గ తమ్ముడయితే! ఇంతలో పోస్టుమెన్ వస్తుంటే పేరయ్యగారి దగ్గరనుండి ఉత్తరం ఏమైనా వచ్చిందేమో అనుకున్నా. కాని తరోజుకూడా ఉత్తరంరాలేదు ఇంటి కష్టపరంగ మాన్తూ ఇంకో సంబంధం ఏమిటి చెప్మా అని వరం ధాలోవున్న పడక కుర్చీలో కేసుల పడ్డా. ఇక కథలు.

నేపాల్

(కవి తేజ తరువాయి)

సహధికారం గల పార్లమెంటు ఏర్పడటం నేడు అత్యంతావశ్యకం ఈ లక్ష్య సాధనకై కమ్యూనిస్టులు పోరాడుతున్నారు. అన్నిప్రదేశాల్లో ఉన్న దేశభక్తులు, ప్రజాతంత్ర వాదులు మమ్మల్ని బలపరుస్తారని గట్టిగా నమ్ముతున్నాము అలాగే నేపాలీ ప్రజాస్వామ్యం, సోషలిజంలు తుదకు విజయం సాధిస్తాయని విశ్వసిస్తున్నాం"

కమ్యూనిస్టులు తలపెట్టిన పోరాటం శాంతియుతమైనది, అహింసా పూరితమైనదని శ్రీ అమాత్య తెలియచేశారు. పోరాట లక్ష్యాలుగా దిగువ అంశాలను ఆయన వివరించారు:

రాజీయ ఖైదీలను విడుదలచేయడం; ప్రాథమిక హక్కులను పునరుద్ధరించటం; రాజకీయ పార్టీలు, ఇతర సాంఘిక సంస్థలపైనల నిషేధాన్ని ఎత్తివేయడం; సర్వసంపూర్ణ అధికారాలతో పార్లమెంటును పునఃస్థాపించడం.

పైనచెప్పిన రాజకీయ నినాదాలే గాక దిగువ ఉదహరించిన ఆర్థిక కార్యక్రమాన్నికూడా ప్రజలముందుంచారు.

ప్రజాస్వామిక వ్యతిరేక భూస్వామ్య శక్తులనుండి భూమిని ప్రభుత్వం స్వాధీనపరచుకొని, ఆ భూమిని భూమిలేని, పేద రైతులకు పంచడం;

గ్రామీణ అప్పుల బాధనుండి రైతులకు పరిహారం చేయడం;

భూస్వాములు భూములపైన గరిష్ఠ పరిమితి విధించి, మిగులు భూమిని రైతులకు పంచడం.

చిన్న కథ:

విష్ణువులా? ముద్దాయిలా?

మూలం: కృష్ణ హఠీసింగ్ || అనువాదం: జాస్తి ఈశ్వరమ్మ

జైలుజీవితములో శ్రీమతి కృష్ణ హఠీసింగ్ తోటి నేరస్తుల నుండి విన్న వారి గాథలను 'పాడెస్ అన్ ది వాల్' అను ఆంగ్ల గ్రంథముగ ప్రచురించారు అందులో 'షేర్‌బతి' అను కథకు ఇది అనువాదం

కొందరు పుట్టుకతో నేరస్తులు కాకపోయినను ఘటనలవల సంభవదృష్టిలో నేరస్తులుగా పరిగణింప బడుచున్నారు. లేదా చెవులుమాత్రమే వున్న న్యాయశాస్త్రానికి నేరస్తులు అవుతారు

విషాద వదనముతో లేఖ కైలాసగడిలో ఏకాంతంగ కూర్చుని యుంటుంది కోర్టులో తన్ను జేరించి అడిగిన ప్రశ్నలు గుర్తుకు వచ్చినప్పుడల్లా చాలా బాధపడుతున్నది "నీ కుమారుని ఇంపటానికై ఎందుకు నిర్ణయించినావు? దీనికి మరణశిక్ష విధిస్తారని నీకు తెలియదా!" అని మెండలుగాగల ప్రశ్నలు పలుమార్లు అడగినప్పుడు ఆమె తనలో తాను సమాధాన పర్చుకొనేది. "నేను జాలుకూసుని కంపలేదు. నా బాబు ఆకలితో మలమలలాడేవాడు. నేను తిరిగి కలుసుకొంటేవరకు, నా బాబుని జాగ్రత్తగా చూచవలసినదని కోవుడిని ప్రార్థించినాను."

* * *

లేఖ కథ ఇది లేఖా, సాధుల వివాహం అతికైభవంగా జరిగింది. దంపతులిద్దరూ సుఖంగా జీవిస్తుంటారు. కొంతకాలానికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కల్గుతారు

ఒకరోజున వారి గ్రామానికి అతి సీరస స్థితిలోయున్న కొందరు పరదేశులు వస్తారు వారి ప్రాంతాలలో కరువు వచ్చినదని, ఈ ప్రాంతం బిర్యర్యంగా యుండుటవల్ల వచ్చారని చెప్తారు. ఆ గ్రామస్థులకు కరువు అంటే ఏమిటో తెలియదు. వారందరికీ కొన్నాళ్లు ఆతిథ్యమిచ్చారాలని చేస్తారు

కాని కొంతకాలానికి వీరి గ్రామానికి కూడా కరువుపడుతుంది ఆహారధాన్యాలు తరిగిపోతవి. పన్నాలు తేలిపోవుటవల్ల, పంటలుకూడా పండవు ఆగ్రామంలో కొద్దిమంది విచిత్రమైన వ్యాధితో చనిపోతారు. ఇటువంటి జబ్బులనుండి తన పిల్లలను రక్షణచేయలేకపోతాలని లేఖ ఆతృతపడుతుంది. కొంతకాలానికి తన కుమార్తె లిద్దరూ, గ్రామపైద్యుడుచచ్చి వ్యాధి నిర్ణయము చేయక పూర్వమే తనిపోతారు. ఇంటిలో ఆహార పదార్థములన్నీ పూర్తవుతవి. లేఖ కుమారుడు ఆకలి చెందుతాడు కల్యాణస్థలోయుంటాడు. కుమారుని బాధ చూచినప్పటల్లా లేఖ కన్నీరు కార్చుతుంది.

తను ఏమి చేసేదీ గతునిందేలేని స్థితిలో వుంటుంది. ఇంటిబాబుని తన చేతులతో పైకెత్తుకొని గట్టిగా తన హృదయమునకు హత్తుకుంటుంది. బాబుని జాపపై పడుండబెట్టి, తను కూడా ప్రక్కనే బాబుపై చేతులుంచి పడుకొంటుంది.

ఎంతసేపు ఇట్లా నిద్ర పోయిందో, సాధు తన్ను లేపేవరకు తెలియదు

చుట్టూచూచిన జనాన్ని చూచి ఆశ్చర్య పోతున్నది. సాధు ఏడుస్తున్నాడు. అర్థంకాని స్థితిలో వున్న లేఖ తన బాబుని చేతులలో నిమురుతున్నది. శరీరము చల్లబడి యుంటుంది. తను బిలబిలస్తూయుండగా 'పోలీసులు' పోలీసులు అని ప్రజలుండి గుసగుసలాడుతుంటారు. 'భూసిరోర! లే! లే! స్నేహమకి బడు' అని పోలీసులు అజ్ఞా విస్తారు. సాధు ఏమీ మాట్లాడడు. ఆమె లేకటాలికై చేయూతనిచ్చి స్టేషనువరకు ఆమెను అనుసరిస్తాడు అక్కడనుండి విచారణార్థమయితో తిరిగి వెళ్ళిపోతాడు

తరువాత కోర్టులో విచారణ జరిపి లేఖకు కారాగారశిక్ష విధిస్తారు కైలాసగడులలో ఒక ప్రదేశంకుండి తురియొ ప్రదేశానికి మారుతూ, కెలుతూబడి దుర్భరజీవితాన్ని గడుపుతుంది. సాధే ఆమెకు ఈ ప్రపంచంలోగల ఆశాజ్యోతి సాధులేని జీవితం నిరర్థకం. సాధుకోసం పలుమార్లు కలవరిస్తుంది

ఒకరోజు వార్డెన్‌లతో విపరీతమైన దెబ్బలు తింటుంది స్పృహ తప్పి పడిపోతుంది. ఆ నిద్ర తన జీవితమునకు శాశ్వతమైన నిద్రగా పరిణమిస్తుంది. ఆకసమునుండి తన బాబుతోను, సాధుతోను కలిసి యుంటుంది.

తిరుపతి ఉపాధ్యాయుల ఆదర్శమైన కృషి

జట్లుజట్లుగా తిరిగి 'రక్షణనిధి'కి రెండువేల రూపాయల సేకరణ

తిరుపతి, నవంబరు 9

తిరుపతి పురపాలోన్నత పాఠశాల, తదితర పాఠశాలల ఉపాధ్యాయులు జట్లుజట్లుగా వాడ్డు వాడ్డు తిరిగి జాతీయ రక్షణ నిధికి రు 2000 లు వసూలు చేశారు.

పురపాలక సంఘ ఆవరణంలో బహిరంగసభలో పురపాలక సంఘ అధ్యక్షులు, సభ్యులు, వుద్యోగులు కలసి మరొక రు 8000 లు వసూలు చేశారు. ఈ మొత్తాలను నిధికి పంపించారు.

పెనుగొండ మహిళల ఆదర్శ కృషి

పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండ మహిళా సంఘం యాభై మూడు స్థానిక మినర్వా టాకీసులో పైనాదానాక్రమణను నిరసించుటకు శ్రీమతి యమ్ అన్నపూర్ణగారి అధ్యక్షతన కవి తేజ బహిరంగసభ జరిగింది తర్వాత మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి మాలి సుబ్బరాజు, ఉపాధ్యక్షురాలు శ్రీమతి నూలి కనకరత్నం, కార్యదర్శిని శ్రీమతి జజ్జాడి లక్ష్మి నరసాయమ్మగార్లు కాయకష్టాన్ని మహిళా సంఘం కార్యకర్తలు గత మూడుకోజులనుంచి ప్రతియింటికీ వెళ్ళి ధనరూపేణా, బంగారం రూపేణా సుమారు రెండువేలరూపాయలవసూలు చేశారు. ఇంకను ఎక్కువగా పోగుకింది మొత్తాన్ని రు 142/-, ఉపాధ్యాయులు ఒకరోజు వేతనము రు. 24/- కలిపి రక్షణనిధికి పంపారు.

చిలువూరు

తూరుపు బ్లాకు చిలువూరు పంచాయతీ కాపు రూ 100 లు పంపించుటకు తీర్మానించారు.

పెద్ద శ్రీరాంపురం

శ్రీకాకుళంజిల్లా పెద్ద శ్రీరాంపురం పంచాయతీ రు 116 లు పంపించారు.

పోలవరం

పోలవరం పీకన్న కో-ఆపరేటివు సొసైటీ రు 150 లు పంపారు.

చీరాల

చీరాల రైల్వే స్టాఫ్ తరపున రు. 225లు వసూలుచేసి పంపారు. చీరాల స్టేషను మాస్టరు శ్రీ ఎం. కాపాలాపు ఒక బంగారు వుంగరం పంపినారు. శ్రీ దివ్యల గోపాలరావు రు 101లు, డాక్టరు వై. ప్రకాశ్‌కుమార్ రు101లు

విజయవాడలో రక్షణ నిధికి సినిమా ప్రదర్శన

విజయవాడ, నవంబరు 9

రక్షణనిధి కొరకు విజయవాడ వేద మహాల్‌లో నవంబరు 11వ తేదీ ఉదయం 9 30 గంటలకు విజయా వారి "మాయా బజార్" ప్రదర్శిస్తారు.

విజయవాడ

విజయవాడ హోల్‌సేల్ బట్టల దుకాణాల గుమస్తాలు ఒకరోజు జీతం రు. 116 లు రక్షణ నిధికి పంపారు.

విజయవాడ వ్యాయామ కళానిధి డా॥ ఎ. పి. రంగారావు శిష్యులు వి ప్రకాశరావుగారు (కంట్రాక్టరు) తన బంగారు ఉంగరాన్ని, శ్రీమతి ప్రకాశరావు రూ 25 లకు యాంకయిన కాంగ్రెసు తరపున స్టేటుబ్యాంకు ద్వారా పంపించడమైనది.

విజయవాడ మునిసిపల్ కర్మచారి యూనియన్ వారు తమ నెల రోజు జీతపు రు 1 1 రెండు రూపాయల చొప్పున మొత్తం రు 1728-50 లు వసూలుచేసి హెల్త్‌ఆఫీసు ద్వారా జాతీయ రక్షణ నిధికి పంపారు.

అనకాపల్లి

అనకాపల్లి పౌర ఎంప్లాయీస్ యూనియన్ వారు రక్షణ నిధికి రు 58 లను పంపుటకు తీర్మానించారు.



నాకాస్

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు ఈ వ్యాధి నివారణకుగాను 80 సంవ్ల పరిశోధనా ఫలితంగా లభ్యపరచుకొనబడి, కురచ పొంప క్రియలను మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం ఎంత పెండి వ్యాధికైనను తక్షణమే బాధ నివారించ జేయుటయేగాక కొంతకాలము వేసిన దిన తిరిగి మాపెట్టదు.

8 బాటిళ్ళు రు 8-75, పోస్టేజి ప్రత్యేకం

ఇండియన్ మెడిసన్‌హౌస్,
విజయవాడ-3

హెచ్చరిక

క్లోస్కర్ యింజన్లు సమర్థవంతముగా పనిచేస్తాయి దాని విత్తభాగములు నకలైన దరలకు దొరుకుతాయి ఈ యింజన్లు కొన్న వారికి మక్కువలు, ఓపరు హామీగులకు పొర్యా ఉన్నాయి.

క్లోస్కర్ యింజన్లు ఇలా ప్రజలకు అవిమానపాత్రం అవదంచ్చి దూరాగల వ్యాపారస్థులు స్థానికంగా నకిలీ విడిభాగములు తయారు చేయించి యింజన్లు బిగించి అసలు క్లోస్కర్ యింజన్లుగా చలామణిచేసి అమ్ముచున్నారు

ఈలాంటి నకిలీ ఇంజన్లు కొని డబ్బు పోగొట్టుకొని యిబ్బందులపాలు కాకుండా తమరేందుకుగాను రిజిష్టర్డ్ డీలరువద్దనే అసలు క్లోస్కర్ యింజన్లు కొనండి.

ఇంజన్లు, విడిభాగాలు స్టాకులో తయారుగా ఉన్నాయి.

తెలంగాణాకు డిస్ట్రిబ్యూటర్లు:

గుంటి అండ్ కంపెనీ,
(ప్రైవేట్ లిమిటెడ్) సికింద్రాబాదు.



REY-ROGAS & Co., 23 A, Anand Nagar, Bombay-26

ఆలోచనాలోచన చిత్రం: వై. బాలయ్య